A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 84 శుక్రవారం సెప్టెంబర్ 29- 2023 పేజీలు 4. వేల :4 /



# బెయిల్ వద్దు..

# క్వాష్ కే ముగ్గు.!

ఆంధ్ర ప్రగతి రాజమండ్రి సెప్టెంబర్ 28:

టిడిపి ప్రభుత్వంలో చోటు చేసుకున్నట్లు చెబుతున్న స్కిల్ డెవలప్మెంట్ స్కాం లో సిఐడి మాజీ సీఎం చంద్రబాబును మూడు వారల క్రితం అరెస్టు చేసి రాజమండ్రి జైల్లో రిమాండ్ కు పంపింది. అయితే అప్పటి నుంచీ చంద్రబాబు బెయిల్ తీసుకోకుండా ఈ కేసే కొట్టేయాలని కోరుతూ క్వాష్ పిటిషన్లు వేస్తున్నారు. ఇప్పటికే హైకోర్టు చంద్రబాబు క్వాష్ పిటిషన్ ను కొట్టేసింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయిచారు. అక్కడ కూడా బెయిల్ లభించే అవకాశం ఉన్నా క్వాష్ పిటిషన్ విచారణకే మొగ్గు చూపారు.

స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో బెయిల్ తీసుకోకుండా క్వాష్ పిటిషన్లవైపే చంద్రబాబు మొగ్గు చూపుతుంటడంతో రాజమండ్రి జైలు నుంచి ఆయన విడుదల నానాటికీ ఆలస్యమవుతోంది. ముఖ్యంగా ఏసీబీ కోర్టు ఆయన్ను రిమాండ్ కు పంపగానే బెయిల్ కోరితే ఏ37గా ఉన్న ఆయన విడుదలయ్యే అవకాశాలు మెరుగ్గా ఉండేవని పలువురు న్యాయనిపుణులు, సీబీఐ మాజీ డైరెక్టర్ సైతం అభిప్రాయపడ్డారు.

మిగతాది 2లో...



## నారా లోకేశ్ యువగళం పాదయాత్ర వాయిదా.!


ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 28: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర పునఃప్రారంభ తేదీ వాయిదా పడింది. చంద్రబాబు అరెస్టు, అనంతర పరిణామాల నేపథ్యంలో ఈనెల 9న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గంలో పాదయాత్ర నిలిపివేసిన విషయం తెలిసిందే..దాదాపు 20 రోజుల తర్వాత సెప్టెంబరు 29న రాత్రి 8.15 గంటలకు పాదయాత్ర తిరిగి ప్రారంభించాలని నిర్ణయించారు. కానీ, అక్టోబర్ 3న స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకి సంబంధించి సుప్రీంకోర్టులో వాదనలు ఉన్నందున యువగళం పాదయాత్ర పున:ప్రారంభ తేదీని వాయిదా వేసుకోవాలని పార్టీ ముఖ్య నేతలు లోకేశ్‌ని కోరారు. కక్ష సాధింపుతో అనేక కేసులు తెరపైకి తీసుకొచ్చి పార్టీ అధినేత చంద్రబాబుని ప్రభుత్వం ఇబ్బంది పెడుతున్నందున దిల్లీలో న్యాయవాదులతో లోకేశ్ సంప్రదింపులు చేయాల్సిన అవసరముందని నేతలు అభిప్రాయపడ్డారు. పాదయాత్రలో ఉంటే న్యాయవాదులతో సంప్రదింపులు, ఇతర కార్యక్రమాల పర్యవేక్షణ కష్టం అవుతుందని లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ నేతల అభిప్రాయాలతో ఏకీభవించిన లోకేశ్.. యువగళం పాదయాత్ర పున:ప్రారంభ తేదీని వాయిదా వేసుకోవాలని నిర్ణయించినట్లు సమాచారం. త్వరలోనే నాయకులతో చర్చించి యువగళం పున:ప్రారంభ తేదీని ప్రకటించనున్నారు.

# ఏపీలో ప్రభుత్వం రద్దు...

# ముందస్తుకు వెళ్లేందుకు వైసిపి ప్రణాళిక..?

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 28:

ఆంధ్రప్రదేశ్లో ముందస్తు ఎన్నికల రాబోతున్నాయా? అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వాన్ని రద్దు చేసే ఆలోచనలో ఉందా? అయితే సోషల్ మీడియాలో మాత్రం ఈ ప్రచారం జోరుగా సాగుతోంది. అక్టోబర్ 10వ తేదీలోపే ప్రభుత్వాన్ని రద్దు చేయాలని వైసీపీ ప్రణాళికలు రచిస్తోందని వార్తలొస్తున్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ముందస్తుకు వెళ్తేనే.. టీడీపీని నిర్వీర్యం చేసి, తిరిగి అధికారంలోకి రావొచ్చని వైసీపీ అధినేత జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన గుట్టుచప్పుడు కాకుండా మంత్రులు, వైసీపీ నేతలతో రహస్య సమావేశం నిర్వహించారట. ఇప్పుడున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా తాను ఎంతగానో నమ్మే, ఆరాధించే స్వరూపానంద సరస్వతిని జగన్ కలిశారని.. అసెంబ్లీ రద్దుకు మంచి ముహూర్తం



గురించి చర్చించారని చెప్పుకుంటున్నారు. ఆయన సూచన మేరకే.. అక్టోబర్ 10లోపు అసెంబ్లీ రద్దు చేయాలని జగన్ నిర్ణయం తీసుకున్నట్టు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

మిగతాది 2లో...

## ఏపీ రాష్ట్ర రైతు సమాఖ్య అధ్యక్షుడు ఎర్నేని నాగేంద్రనాథ్ కన్నుమూత



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సమాఖ్య అధ్యక్షుడు ఎర్నేని నాగేంద్రనాథ్ బాబు కన్నుమూశారు. ఆయన వయసు 80 ఏళ్లు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన... విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా కలిదిండి మండలం కొండూరు. రైతు సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిన ఆయన రైతు నేతగా గుర్తింపు పొందారు. కృష్ణా జిల్లా డీసీసీ బ్యాంకు డైరెక్టర్ గా కూడా ఆయన పని చేశారు. నాగేంద్రనాథ్ భౌతికకాయాన్ని ఆయన కుటుంబ సభ్యులు కొండూరుకు తీసుకొచ్చారు.?

## చంద్రబాబు మరిన్ని కేసులు ఎదుర్కోబోతున్నారు

–: అనిల్ కుమార్ యాదవ్

టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన కుంభకోణాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని వైసీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ లో చంద్రబాబు అవినీతికి పాల్పడినట్టు పక్కా ఆధారాలు ఉన్నాయని... అన్ని ఆధారాలతోనే చంద్రబాబును సీఐడీ అరెస్ట్ చేసిందని చెప్పారు. ఆధారాలు ఉండటం వల్లే ఆయనకు కోర్టులు బెయిల్ ఇవ్వడం లేదని అన్నారు. ఏ వయసులో తప్పు చేసినా నేరం నేరమేనని చెప్పారు. భవిష్యత్తులో చంద్రబాబు మరిన్ని కేసులు ఎదుర్కోబోతున్నారని తెలిపారు.

చంద్రబాబు లక్కీ నెంబర్ 23 అని... తమ పార్టీకి చెందిన 23 మందిని ఆయన లాక్కున్నారని... 2019లో ఆయనకు వచ్చిన సీట్లు కూడా 23 అని... ఆయన జైలుకు వెళ్లిన తేదీ కూడా 23 అని అనిల్ ఎద్దేవా చేశారు. చంద్రబాబు అరెస్ట్ పై టీడీపీ నేతలే సైలెంట్ గా ఉన్నారని... తమ పార్టీ నుంచి వెళ్లిన ఎమ్మెల్యేలు మాత్రం లేనిపోని హడావుడి చేస్తున్నారని విమర్శించారు.

# ఉద్యోగుల సంక్షేమే ప్రభుత్వ ధ్యేయం.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 28: ప్రభుత్వానికి ఉద్యోగులకు విడదీయరాని సంబంధం ఉంది. ప్రభుత్వంలో ఉద్యోగుల కీలక పాత్ర వహిస్తారు. ఎందుకంటే ప్రభుత్వం చేపట్టి ఏ సంక్షేమ పథకమైనా నిర్ణయించేది ఉద్యోగులే. ఉద్యోగులు తమ జీవితం కాలం ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా నెరవేరుస్తూ ఉంటారు. అందుకే వారికి ప్రభుత్వానికి విడదీయరాని అనుబంధం ఉంటుంది. కానీ వారు రటైర్ అయిన తర్వాత గతంలోచంద్రబాబు ప్రభుత్వం అస్సలు పట్టించుకోలేదు. ఇన్నాళ్లు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు సేవ చేసినా సరే వారిని గుర్తించకపోతే ఎలా.

అందుకే జగన్ వారి గురించి చిత్త శుద్ధితో ఆలోచిస్తున్నారు. ప్రభుత్వంలో అలా ఎవర్నీ ఉత్త చేతులతో వదిలేయడం ఆయనకు ఇష్టం ఉండదు. రాష్ట్రంలో సర్వీసులో ఉన్న ఉద్యోగులే కాకుండా.. కాంట్రాక్ట్ సిబ్బంది, ఆఖరుకు ఉద్యోగ విరమణ చేసిన వారు సైతం తమ కుటుంబ సభ్యులే అని భావించే ముఖ్యమంత్రి వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఉద్యోగులు పదవి విరమణ చేసిన తర్వాత కూడా వారి కుటుంబంలోని అందరికీ ఆరోగ్య బీమాను వర్తింపజేస్తున్నారు. ఖచ్చితమైన పెన్షన్ ప్లాన్ అమలు చేస్తాం అని ప్రకటించారు సీఎం జగన్.

ఈ మేరక శాసన సభలో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ వచ్చాక ప్రభుత్వ ఉద్యోగుల కోసం చేసిన సంక్షమ పనులను వివరించారు. జగన్ రాక ముందు కాంట్రాక్టు ఉద్యోగలను పర్మినెంట్ చేయడంతో పాటు ఆరోగ్యశాఖలో వేలాదిగా ఉద్యోగాలను నియమించినట్లు తెలిపారు. అంతే కాకుండా కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయడాన్ని కూడా ప్రక్రియ చేశారు. అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంచడం కూడా ఆయనే చేశారు. ఇక ప్రభుత్వం తెచ్చిన జీపీఎస్ స్కీమ్ వల్ల ప్రజలకు ఎలాంటి లబ్ధ జరుగుతుందో కూడా చెప్పారు ఆయన

ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న జీపీఎస్ బిల్లుకు కూడా శాసన సభ ఆమోదం తెలిపింది. 2014, జూన్ 2వ తేదీ కన్నా ముందు నియమితులై%ా% ఇప్పటివరకు వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న 11,633 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్న బిల్లుకు సభ ఆమోదం తెలపడంతో వేలాదిమంది కాంట్రాక్టు ఉద్యోగుల బతుకుల్లో వెలుగులు నింపారు జగన్. దాంతో పాటు ఏపీ గ్యారంటీడ్ పెన్షన్ స్కీం అమల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ గ్యారంటీడ్ పెన్షన్ సిస్టం బిల్లు-2023ను ప్రవేశపెట్టాలన్న నిర్ణయానికి మంత్రిమండలి ఆమోదం.

ఇక జీపీఎస్‌ఈ ద్వారా అదనంగా కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. గ్యారెంటీ పెన్షన్ తో పాటు 2. కుటుంబానికి భద్రత, 3.ఆరోగ్యభద్రత, 4.జీవిత బీమా, 5.మినిమం పెన్షన్ జీపీఎస్ తో పాటు రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం



కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు జగన్. ఉద్యోగి రిటైర్ అయిన సమయానికి ఇంటి స్థలం లేనివారికి కచ్చితంగా ఇంటిస్థలం ఉండాడంతో పాటు, ఇది ప్రభుత్వ బాధ్యతగా ఉండాలి, రిటైర్ అయిన తర్వాత కూడా ఉద్యోగులు, వారి పిల్లలు కూడా ఆరోగ్య శ్రీ కింద అందరూ కవర్ అయ్యేలా చూడాలి. రిటైర్ అయిన పిల్లల చదువులు కూడా ఫీజు రియింబర్స్ మెంట్ కింద ప్రయోజనాలు అందేలా చూడాలి అనేవి జగన్ ప్రత్యేకంగా ఆలోచించి ఈ నిర్ణయాలు తీసుకున్నారు.

# సంక్షేమం తో పాటు అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి.

### -అందరూ కలిసి గ్రామాల అభివృద్ధి చేసుకొండి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి .

ఆంధ్ర ప్రగతి కోవెలకుంట్ల సెప్టెంబర్ 28:
కోయిలకుంట్ల మండలం వల్లం పాడు గ్రామంలో 71 లక్షల 10 వేల రూపాయలతో నూతనంగా నిర్మించిన పలు అభివృద్ధి పనులను బనగానపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారికి వల్లంపాడు గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పూలమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన 9 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు ను,5 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన డ్రైనేజ్, 19 లక్షల 10 వేల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు డ్రైనేజీ, 38 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు, డ్రైనేజీని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు.
ఈ సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వల్లంపాడు గ్రామంలో 71 లక్షల 10 వేల రూపాయలతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని జగనన్న ప్రభుత్వంలో



సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా పెద్దపీట వేయడం ఇందుకు నిదర్శనం అని చెప్పారు. బనగానపల్లె నియోజకవర్గంలో ఇంత అభివృద్ధి జరుగుతున్న కూడా స్థానిక టిడిపి పార్టీ నాయకులు అభివృద్ధి జరగడంలేదని ఆరోపించడం హాస్యస్పదంగా ఉందని చెప్పారు. కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందని 2024 సంవత్సరంలో మళ్ళీ ముఖ్యమంత్రిగా మన వైయస్ జగన్మోహన్ రెడ్డి గెలిస్తేనే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని చెప్పారు. కాబట్టి ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా మనమంతా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు

# నారా భువనేశ్వరి తో భేటీ అయినా బైరెడ్డి రాజశేఖర రెడ్డి.

ఆంధ్ర ప్రగతి రాజమండ్రి సెప్టెంబర్ 28:
చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ అన్యాయం అంటూ చంద్రబాబు కు తన మద్దత్తు ఉంటుంది అంటూ భువనేశ్వరుని కలిసి సంఘీభావం తెలిపిన రాజశేఖర్ రెడ్డి. భువనేశ్వరిని కలిసిన బైరెడ్డి రాజశేఖరరెడ్డి – దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన వ్యక్తి చంద్రబాబు – స్కామ్‌లు చేయడం జగన్‌కు అలవాటు.చంద్రబాబుకు కాదు ఎన్ని కేసులు పెట్టినా టీడీపీని ఎవరూ ఏమీ చేయలేరుఅని అప్రజాస్వామికంగా చంద్రబాబును అరెస్టు చేశారని బైరెడ్డి రాజశేఖరరెడ్డి తెలిపారు.



# బెయిల్ వద్దు..క్వాష్ కే ముగ్గు.!

కానీ చంద్రబాబు మాత్రం ఈ అవినీతి కేసులో బెయిల్ తీసుకునేందుకు మొగ్గు చూపలేదు. కానీ బెయిల్ కోరకపోవడంతో విమర్శలు రావడంతో ఏమనుకున్నారో ఏమో ఏసీబీ కోర్టులో ఆలస్యంగా బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. కానీ ఉన్నత న్యాయస్థానాల్లో క్వాష్ పిటిషన్ పెండింగ్ లో ఉన్న నేపథ్యంలో చంద్రబాబు బెయిల్ పై కానీ కస్టడీపై కానీ ఏసీబీ కోర్టు తగిన నిర్ణయం తీసుకోలేకపోతోంది.చంద్రబాబు అరెస్టు తర్వాత రిమాండ్ విధించగానే బెయిల్ కోరేందుకు అవకాశం ఉంది. అయినా చంద్రబాబు వినియోగించుకోలేదు. ఆ తర్వాత హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉన్నా వాడుకోలేదు. కానీ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అనంతరం హైకోర్టు దాన్ని కొట్టేస్తే తిరిగి సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ తీసుకునే అవకాశం ఉన్నా లేక హైకోర్టులోనే బెయిల్ కోరే అవకాశం ఉన్నా మొగ్గు చూపలేదు. చివరికి సుప్రీంకోర్టులోనే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. నిన్న చంద్రబాబుకు అసలేం కావాలంటూ సీజే జస్టిస్ చంద్రచూడ్ కూడా ప్రశ్నించారు. దానికి కూడా లాయర్ లూథ్రా నేరుగా స్పందించకపోవడంతో సీజే.. బెయిల్ కావాలా అంటూ అడిగారు. దానికీ కూడా వద్దని లూథ్రా సమాధానం ఇచ్చారు.
తద్వారా సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చేందుకు సిద్ధమైనా వద్దని క్వాష్ పిటిషన్ పై విచారణ జరిపి తీర్పు ప్రకటించమనే చంద్రబాబు కోరారు. దీంతో స్కిల్ స్కాంలో బెయిల్ తీసుకుని విమర్శలు కొనసాగేలా చేయడం కంటే నిర్దోషిగా బయటపడటమే మేలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అన్నింటి కంటే మించి స్కిల్ స్కాంలో తాను తప్పు చేయలేదని బాబు బలంగా భావిస్తున్నారని, అందుకే బెయిల్ కోరడం లేదని, కేసే కొట్టేయాలని కోరుతున్నారని, ఈ విచారణ జరిగే వరకూ జైల్లో ఉండేందుకూ మొగ్గు చూపుతున్నారని టీడీపీ వర్గాలు చెప్తున్నాయి.

# అడవి పందుల బెడద వల్ల నష్టపోయిన మునగ పంటను పరిశీలించండి.

### పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోండి.-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్.

ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 28:
మహానంది మండలం బసాపురం గ్రామంలో మునగ, మినుము పంట పొలాలు అడవి పందుల వల్ల నష్టపోయిన భూములను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు గురువారం పరిశీలించారు.నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి సమస్యను చరవాణి ద్వారా ఫారెస్ట్ ఆఫీసర్ ఎల్లమ్మ, స్థానిక వ్యవసాయ అధికారి ఇంద్రాణి కి విన్నవించారు.వారు స్పందించి వ్యవసాయదారులు శుక్రవారం పంట నష్టం జరిగిన పొలాలను పరిశీలిస్తామని, అధికారులకు కూడా రైతాంగంతో అర్జీలు పెట్టించమని చెప్పడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బసాపురం గ్రామానికి చెందిన కలవటాల లక్ష్మీదేవి, భర్త నాగేశ్వరరావు, షేక్ మా భాష, మంటూ నూనె హారున్, ఎల్ బాబు కుమారుడు కద్దు బాషా, చెన్నూరు హుస్సేన్ భాష తదితరులు సుమారు 20 ఎకరాల్లోమునగ పంటను సాగు చేస్తున్నారని,పంట కోసంఇప్పటికే వేల రూపాయలు పెట్టుబడిగా ఖర్చు పెట్టారని,కొంతకాలం వర్షాలు లేకపోవడం వల్ల పంటలు ఎండిపోకుండా ఇతర బోర్ల ద్వారా నీళ్లు కట్టి బతికించుకొని పంట చేతికి వస్తుందని,చేసిన



అప్పులు చెల్లించవచ్చు అని ఆశపడిన రైతాంగానికి అడవి పందులు పంటను పూర్తిగా దున్నివేసి, మోకాళ్లలో గుంతలు పడేవిధంగా మట్టిని తిప్పి వేయడం వల్ల మునగ చెట్లు చనిపోయి, పంట నష్టం జరిగిరైతాంగానికి తీవ్ర నిరాశను కలిగించాయని తెలిపారు. అటవీశాఖ అధికారులు వెంటనే పంట నష్టపోయిన భూములను పరిశీలించి, పంట నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.




# ఏపీలో ప్రభుత్వం రద్దు... ముందస్తుకు వెళ్లేందుకు వైసిపి ప్రణాళిక..?

నిజానికి.. వైసీపీ ప్రభుత్వంపై ఏపీ ప్రజల్లో తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉంది. ఇంతవరకూ రాజధాని లేకుండా ఏపీని ఏకాకి చేయడం, ప్రాజెక్టులు లేకుండా దిక్కుమాలిన రాష్ట్రంగా మార్చడం, పథకాలు పేరు చెప్పి రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడంతో.. వైసీపీపై రాష్ట్ర ప్రజలు గుర్రుగా ఉన్నారు. ఒక్క ఛాన్స్ ఇచ్చిన పాపానికి తమకు భవిష్యత్తే లేకుండా చేశాడని జగన్‌పై తీవ్రంగా మండిపడుతున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇప్పటికే మంత్రులు, ఎమ్మెల్యేలకు ఇలాంటి చేదు అనుభవాలు ఎన్నో ఎదురయ్యాయి. దీనికి తోడు.. వాలంటీర్ వ్యవస్థలోని పాపాల గుట్ట కూడా బయటపడటంతో, జగన్ ప్రభుత్వం ఇరుకున పడింది. ఇక నవరత్నాలను ఎలా నిర్వీర్యం చేశారో అందరికీ తెలిసిందేగా! మద్యపానం నిషేధం పేరుతో ఇంకా మద్యం అమ్మకాలు పెంచి పేదలను ఇబ్బంది పెట్టడమే కాకుండా మద్యం ద్వారా వచ్చే నిధులను పక్కదారి పట్టిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.
మొత్తానికి తనపై వస్తున్న వ్యతిరేకతను డైవర్ట్ చేసేందుకు జగన్ 'స్కిల్ డెవలప్‌మెంట్' కేసుని తెరమీదకు తీసుకొచ్చి, చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేయించారు. ఇప్పుడు టీడీపీకి వ్యతిరేకంగా ఏపీ ప్రజల్ని రెచ్చగొట్టే పనిలో నిమగ్నమయ్యారు. ఒకవేళ టీడీపీపై అవినీతి బురదజల్లి, ప్రజల్ని నమ్మించడంలో సక్సెస్ అయితే.. అప్పుడు ముందస్తుకు వెళ్లడమే నయమని జగన్ ఉద్దేశంగా తెలుస్తోంది. టీడీపీని నిర్వీర్యం చేస్తే.. తమకు అనుకూలంగా ఓట్లు పడతాయని, ఫలితంగా మరోసారి అధికారాన్ని చేపట్టవచ్చని జగన్‌తో పాటు ఆయన పార్టీ నేతలు ధీమాతో ఉన్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చలు నడుస్తున్నాయి. అయితే.. ఈ ముందస్తు ఎన్నికలపై వస్తున్న వార్తలు అవాస్తవమని తెలుస్తోంది. కొందరు వైసీపీ మద్దతుదారులు కావాలనే ఈ ఫేక్ వార్తల్ని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ, ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నట్టు సమాచారం అందుతోంది.
అయితే వైసీపీనే కావాలని ఈ ప్రచారం చేయిస్తోందని.. ఒకవేళ ముందస్తు ఎన్నికలకు వెళ్లినా మంచిదేనని.. ఈ దరిద్రపు ప్రభుత్వాన్ని ఎప్పుడెప్పుడు సాగనంపుదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని ప్రముఖ పొలిటికల్ ఎనలిస్ట్ అడుసుమిల్లి శ్రీనివాసరావు అన్నారు. వివేకా హత్య కేసును పక్కదారి పట్టించి చంద్రబాబు అరెస్టుపైనే రాజకీయం నడిపిస్తున్నారని.. కానీ ప్రజలు వివేకా హత్య కేసును మరిచిపోలేదని ఆయన పేర్కొన్నారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లేంత సాహసం జగన్ చేయలేరని.. ఒకవేళ వెళ్లినా ఆయనకు పరాభవం తప్పదని జోస్యం చెప్పారుద

# జగనన్న లేఅవుట్లలో మంజూరు చేసిన ఆర్చీల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయండి.

### -అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 28:
జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కారదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. జగనన్న లేఔట్లలో మౌలిక సదుపాయాలతో పాటు ఆర్చీల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు.
గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి వర్చువల్ విధానంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, జగనన్న ఆరోగ్య సురక్ష, ప్రాధాన్యత భవనాలు, గృహ నిర్మాణాలు, జగనన్న ఆరోగ్య సురక్ష తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.
కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లాధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్న లేఔట్లలో మంజూరు చేసిన 98 ఆర్చీల నిర్మాణాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ పీడిని ఆదేశించారు. అలాగే వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న గృహ నిర్మాణాలను కూడా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణ పనులు కూడా వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. జలజీవన్ మిషన్ కింద పెండింగ్లో ఉన్న పనులను వేగవంతం చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రయోగాత్మకంగా నిర్వహించిన వైద్య శిబిరంలో గుర్తించిన లోటుపాట్లను సరిచేసుకుని ఈనెల 30 నుండి



ప్రారంభమయ్యే జగనన్న సురక్ష క్యాంపులను పటిష్టంగా నిర్వహించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో చిరుధాన్యాల ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను సూచించారు.

# చంద్రబాబును విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ మాధవరావుకి లేదు

### - మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం

కందుకూరు,
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు , ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో అవినీతి జరిగిందని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆరోపణలు చేస్తూ అక్రమంగా అరెస్టుచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కందుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తుమాటి మాధవరావు శాసనమండలిలో మాట్లాడుతూ 371 కోట్ల రూపాయలను చంద్రబాబు నాయుడు అవినీతికి పాల్పడ్డారని మాట్లాడటం సిగ్గుమాలిన చర్యగా శివరాం అభివర్ణించారు. తుమాటి మాధవరావుకు రాజకీయంగా జన్మనిచ్చింది తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అని అటువంటి నాయకుడు మీదే ఆరోపణలు చేయడం అంటే తల్లిపాలు తాగి తల్లిరొమ్ము గుద్దటమేనని ఘాటుగా వ్యాఖ్యానించారు. తుమాటి మాధవరావు నోరు అదుపులో పెట్టుకోవాలని లేనిపక్షంలో కందుకూరు నియోజకవర్గం ప్రజలు తగినగుణపాఠం చెబుతారని శివరాం ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతిని అంతమొందించాలని కృషిచేసిన నారా చంద్రబాబు నాయుడుపై నోరు జారిన తుమాటి మాధవరావు బహిరంగ క్షమాపణ చెప్పాలని శివరాం డిమాండ్ చేశారు

# నందికొట్కూరు నాటు బాంబులకు సంబంధించిన కేసులో ముద్దాయిలు అరెస్ట్.

## -నందికొట్కూరు రూరల్ సీఐ ఓ.విజయభాస్కర్.

ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు సెప్టెంబర్ 28:
నంద్యాల జిల్లాలో పగిడ్యాల మండలము, కొత్త ముచ్చుమర్రి గ్రామం లో నాటు బాంబులు లభించాయి అనేది అందరికీ విధితమే పై కేసు కు సంబంధించి నంద్యాల జిల్లా ఎస్పీ కె .రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి ఏ.శ్రీనివాసరావు పర్యవేక్షణలో నందికొట్కూర్ రూరల్ సీఐ ఓ. విజయభాస్కర్ ఆధ్వర్యంలో పై విషయానికి సంబంధించి పూర్తి విచారణ చేసి ఈరోజు అనగా సెప్టెంబర్28 వ తేదీన ముద్దాయిలను నందికొట్కూర్ టౌన్ బయట, నందికొట్కూర్ నుండి కర్నూల్ పోవు మెయిన్ రోడ్ పక్కన అరబిక్ మదరసా సమీపం లో నందికొట్కూరు రూరల్ సి ఐఓ.విజయ భాస్కర్ గారు తన సిబ్బందితో కలిసి 07 మంది ముద్దాయిలను అరెస్టు చెయ్యడమైనది.

నేర స్థలం

పగిడ్యాల మండలము, కొత్త ముచ్చుమర్రి గ్రామం,పిర్యాధీ ఆశన్నగారి. మధు ఏ అల్లరి మధు ఇంటి పైన గల వాటర్ ట్యాంకు లో,

ఫిర్యాది: ఆశన్నగారి మధు ఏ అల్లరి మధు వయస్సు 28 సం,లు తండ్రి వెంకటేశ్వర్లు, కొత్త ముచ్చుమర్రి గ్రామము, పగిడ్యాల మండలము, నంద్యాల జిల్లా.

అరెస్ట్ కాబడిన ముద్దాయిలు:

1) ఆశన్నగారి పెద్ద రంగస్వామి ఏ పెద్ద రంగడు, వయస్సు 55 సంవత్సరములు, %ూ/శీ% లేట్ పెద్ద వెంకట స్వామి, బోయ పేట, కొత్త ముచ్చుమర్రి గ్రామము, పగిడ్యాల మండలము, నంద్యాల జిల్లా,

2) ఆశన్నాగారి చిన్న రంగస్వామి ఏ చిన్న రంగడు, వయస్సు 45 సంవత్సరములు, %ూ/శీ% లేట్ పెద్ద వెంకట స్వామి, కొత్త మచ్చుమర్రి గ్రామము, పగిడ్యాల మండలము, నంద్యాల జిల్లా

3) షేక్ కరీం బాష ఏ డాక్టర్ కరీం ఏ కరీం, వయస్సు 53 సంవత్సరములు, %ూ/శీ% లేట్ మాబు సాహెబ్, పాత మచ్చుమర్రి గ్రామము, పగిడ్యాల మండలము, నంద్యాల జిల్లా

4) బోయ చిన్న దంతాలు, వయస్సు 70 సంవత్సరములు, %ూ/శీ% లేట్ లింగమయ్య, పాత మచ్చుమర్రి గ్రామము,




పగిడ్యాల మండలము, నంద్యాల జిల్లా

5) పఠాన్ బషీర్ ఖాన్ ఏ మల్యాల బషీర్, వయస్సు 58 సంవత్సరములు, %ూ/శీ% ఖాసిం ఖాన్, నా సొంత గ్రామం మల్యాల గ్రామము, నందికోట్కూరు మండలము, నంద్యాల జిల్లా, ప్రస్తుతం నందికొట్కూర్ టౌన్

6) కాటం చిన్న నాగన్న ఏ ల్యాబ్ నాగన్న ఏ లాజర్ , వయస్సు 38 సంవత్సరములు, %ూ/శీ% కాటం చిన్న ఈదన్న, కొత్త ముచ్చుమర్రి గ్రామము, పగిడ్యాల మండలము, నంద్యాల జిల్లా

7) వందనం వెంకట రమణ ఏ తెలుగు దుబ్బన్న, వయస్సు 58 సంవత్సరములు, %ూ/శీ% చిన్న బాలన్న, పాత ముచుమర్రి గ్రామము, పగిడ్యాల మండలము, నంద్యాల జిల్లా.

కేసు వివరాలు

ఈ కేసులో పిర్యాధీ ఆశన్నగారి మధు ఏ అల్లరి మధు మరియు మద్దిలేటి ఇద్దరు మరియు పై ముద్దాయిలు ముచ్చుమర్రి గ్రామానికి చెందిన వారు. వీరు ఇరువురుకు పాత మనస్పర్థలు కలవు. అలాగే అల్లరి మధు కు పెద్ద రంగడు ఏ పెద్ద రంగస్వామి, చిన్న రంగస్వామికి మధ్య గోడ, చెట్టు కొట్టిన విషయంలో మనస్పర్థలు కలవు. పై వారు అల్లరి మధును మధ్యం కేసులో ఇరికించాలని ఒక పిటిషన్ ను తయారు చేసి ఉన్నత అధికారులకు పంపడం జరిగినది. పై వారితో ఫిర్యాదు దారుడుకు ఉన్న పాత మనస్పార్తల కారణంగా అందరూ గ్రూప్ గా ఏర్పడి ఫిర్యాదు దారుడిని, మరియు మద్దిలేటి ని ఎలాగైనా కేసులో ఇరికించాలని పై వారు అందరితో పాటు బొల్లవరం



స్వాములు మరియు దబ్బల వెంకట స్వామి లతో కలిసి అల్లరి మధు మరియు మద్దిలేటి లపై నాటు బాంబుల కేసు పెట్టాలని కుట్రపన్నినారు. వారి కుట్రలో భాగముగా దబ్బల .వెంకట స్వామి మరియు బోయ చిన్న దంతాలు ద్వారా 31 నాటు బాంబులను రూ.20,000/- వేల రూపాయలకు తయారు చేయించినారు. ఆ డబ్బులు పెద్ద రంగస్వామి అతని తమ్ముడు చిన్న రంగస్వామి లు ఇచ్చినారు. తరువాత వారం రోజులకు దంతాలు, దబ్బల వెంకట స్వామి లు 31 బాంబులు తయారు చేసికొని వచ్చి ఆర్.ఎం.పి డాక్టర్ కరీం, తన చేతితో అల్లరి మధు, మద్దిలేటి ల పేర్లు, ఫోన్ నెంబర్లు, చీటిలు వ్రాసి వారు కొనుగోలు చేసినట్లుగా డబ్బులు కూడా వ్రాసి కవర్లలో పెట్టి అలాగే పెద్ద రంగస్వామి ఏ పెద్ద రంగడు , చిన్న రంగస్వామి లకు ఇవ్వగా వారు 22 బాంబులను అల్లరి మధు ఇంటి బాత్ రూము పై గల నీళ్ళ ట్యాంకులో ఉంచినారు.

ఈ దినము అరెస్ట్ కాబడిన ముద్దాయిలను విచారించి బీడీ టీమ్ వారితో ముచ్చుమర్రి గ్రామం లో తనిఖీలు చేపట్టగా పెద్ద రంగస్వామి ఏ పెద్ద రంగడు ఇంటి వెనకాల నాలుగు నాటు బాంబులను కనుగొని ఈ దినము అనగా సెప్టెంబర్ 28 న వాటిని పంచాయతీదారుల సమక్షం లో స్వాధీనము చేసుకోవడమైనది. ఈ కేసులో అరెస్టుకాబడిన 7 మంది ముద్దాయిలను రిమాండ్ కు పంపడం జరిగినది.

ఈ కేసులో దబ్బల వెంకట స్వామి మరియు బొల్లవరం స్వాములును అరెస్టు చేయవలసి ఉన్నది.



# గ్రామ సర్వేయర్ పై వైసీపీ నేత దౌర్జన్యం.



ఆంధ్ర ప్రగతి బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 28:
బ్రహ్మంగారి మఠం డి నెలటూరు గ్రామ సర్వేయర్ పై వైసీపీ నేత దౌర్జన్యం...సెలవు దినం కావడంతో సర్వే కు రాలేనని చెప్పిన సచివాలయ సర్వేయర్ సునీల్ కుమార్. వైసిపి నాయకుడు మల్లేశ్వర్ రెడ్డి తన వ్యక్తిగత పని చేయలేదని సర్వేయర్ పై ఆగ్రహించి దాడి చేసిన వైనం. .దాడి నుండి తప్పించుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



# యువతకుస్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్!

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 28:
దేశ ప్రజలకు స్వేచ్ఛ స్వా తంత్రాలను ప్రసాదించేందుకు భగత్ సింగ్ చూపిన చొరవ ధైర్య సాహసాలు అసమాన్యమని డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి అన్నారు.

నంద్యాల పట్టణంలోని జగజ్జనని నగర్ లో డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ కార్యాలయంలో భగత్ సింగ్ 116వ జయంతి ని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పలువురు వ్యక్తులు ఘనంగా నివాళ్లు ల ర్పించారు ఈ సందర్భంగా డిపి మస్తాన్ వలి మాట్లాడుతూ సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ లను యువత ఆదర్శంగా తీసుకొని దేశరక్షణ, సమ సమాజ స్థాపన కోసం కృషి చేయాలన్నారు. అతి చిన్న వయసు 23 సంవత్సరంలలో భరతమాత కోసం ఉరి కంబాలను ముద్దాడి తన ప్రాణాలను వదిలానన్నారు. ఈ కార్యక్రమంలో డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ మహమ్మద్ ఆరిఫ్, నబి రసూల్, కిరణ్ కుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక.

## - శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న 59 సైలెన్సర్ల ధ్వంసం.

## -నంద్యాల డిఎస్పి సి.మహేశ్వర్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 28:
నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు మరియు నంద్యాల డిఎస్పి, సి. మహేశ్వర రెడ్డి పర్యవేక్షణలో నంద్యాల ట్రాఫిక్ సి.ఐ షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో శబ్ద కాలుష్యాన్ని కలిగిస్తున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఇప్పటికే కొన్ని బుల్లెట్ వాహనాలను అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లుతోపాటు సీజ్ చేశారు. సీజ్ చేసిన 59 సైలెన్సర్లను నేడు నంద్యాల టౌన్ డి.ఎస్.పి,సి. మహేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నంద్యాల ట్రాఫిక్ పోలీసులు నంద్యాల గవర్నమెంట్ కళాశాల మైదానంలో రోడ్డు రోలర్ తో వాటిని ధ్వంసం చేశారు. ఎక్కువ శబ్దం చేయు బుల్లెట్ వాహనాల వలన వయసు పై బడినవారు, హార్ట్ పేషంట్స్,చాలా ఇబ్బందులకు గురియావుచున్నారు. కావున ఎక్కువ శబ్దము చేయు సైలెన్సర్లు ఎవరైనా తమ బుల్లెట్ లకు గాని మరి ఏ ఇతర వాహనాలకు గానీ ఏర్పాటు చేసుకున్నట్లైయతే స్వచ్ఛందముగా మార్చుకొని తక్కువ శబ్దము వచ్చే సైలెన్సర్లును తమ వాహనాలకు ఏర్పాటు చేసుకోవాలి. ఒక వేల పోలీసుల తనిఖీలో ఎక్కువ శబ్దము చేయు సైలెన్సర్లను పట్టుకున్నయెడల ఎం.వి ఏ సిటీ మేరకు భారీ జరిమానా విదించడం జరుగుతుంది. కావున తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు వాడే వాహనాల సైలెన్సర్లపై నిఘా వేసి కౌన్సిలింగ్ చేసి శబ్ద కాలుష్య వలన కలుగు దుష్పరిణామాలను వివరించి పోలీసు వారికి సహకరించాలని కోరడమైనది

# 29న నంద్యాల ఎంపీడీవో కార్యాలయంలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం.

## -జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 28:
వారంలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమంలో భాగంగా ఈనెల 29వ తేదీ నంద్యాల మండల కేంద్రంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# కొలిమిగుండ్ల వైసిపి నాయకుల భూకబ్జాలకు అడ్డుకట్ట వేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 28:
కొలిమిగుండ్ల మండలం లోని పలు గ్రామాలలో సున్నపు రాళ్ల గనులు ఉన్న ప్రాంతాలను అధికారపార్టీ నాయకులు భూకబ్జాచేసి వాటిని రెవెన్యూ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని అక్రమమైన పద్ధతిలో ప్రభుత్వ ఖజానాలను దోచుకుంటూ వేల కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదిస్తూ జల్సాగా కలుపుతున్నారని అధికార పార్టీ నాయకుల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వ పోలీస్ యంత్రాంగము చొరవ చూపాలని సిపిఐ జిల్లా కార్యదర్శియన్.రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. కొలిమిగుండ్ల మండలంలోని పలు గ్రామాల్లో అసైన్డ్ భూముల పంపిణీ కోసం చోటా నాయకులు పాసుబుక్కులతో భూ పంపిణీ చేస్తున్నామని వివిధ గ్రామాల్లోఅధికార పార్టీ నాయకులు పదివేల నుంచి 30 వేల వరకు వసూలు చేయడం జరిగింది ఈ డబ్బులు సొమ్ము అంతా కొలిమిగుండ్ల ఎమ్మార్వో ఆఫీస్ లో ప్రైవేట్ సర్వేయర్ గా పనిచేస్తున్న బనగానపల్లె పట్టణానికి చెందిన మాన్సూన్ అనే వ్యక్తి అధికార పార్టీ నాయకులకు బినామీగాఉన్నాడని ఇతని అధీనం లో డబ్బులు ఉన్నాయని ప్రస్తుతము ఈ వ్యక్తి పరారీలో ఉన్నాడని వసూలు చేసిన డబ్బులు దాదాపుగా రెండు కోట్ల నుంచి మూడు కోట్ల మధ్య ఉంటుందని అంచనా ప్రస్తుతం కొలిమిగుండ్ల భూములలో సున్నపు రాళ్లు నిక్షేపాలు ఉన్నట్లు మాజీ శాసనసభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి కోర్టులో కేసు వేసిన విషయము విధితమేనని వెంటనే రెవిన్యూ అధికారులు పోలీసు అధికారులు డబ్బులతో పరారి లో ఉన్న ఎమ్మార్వో కార్యాలయంలో పనిచేస్తున్న మన్సున్ ను చట్టపరిధిలో తీసుకొని అధికారపార్టీ అధీనంలో ఉన్న భూములను స్వాధీనం చేసుకోవాలని లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆ భూములలో ఎర్రజెండాల పార్టీ నిరుపేదలైన ప్రజలకు ఆ భూములను పంచుతామని పై నాయకులు హెచ్చరించారు.




## రూరల్ తహశీల్దార్ కార్యాలయం ఏర్పాటులో

# అలసత్వం ఎందుకో..?

**-ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చి అయిదు నెలలు కావస్తోంది. -ఇబ్బందులు పడుతున్నా 20 గ్రామాల ప్రజలు. -అధికారులు సమావేశాల్లో బిజీబిజీ. -అధికారుల కోసం రాత్రివరకు వెచివుంటున్న ప్రజలు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్28:

ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం నంద్యాల రూరల్ తహశీల్దార్ కార్యాలయం కు అనుమతులు ఇచ్చింది.నంద్యాల అర్బన్,నంద్యాల రూరల్ తహశీల్దార్ కార్యాలయాలు ఉండేవిధంగా ప్రభుత్వం జీఓ ఇచ్చింది.స్పెషల్ చీఫ్ సెక్రటరీ జీ సాయిప్రసాద్ 2023 మే 8 న నంద్యాల అర్బన్,నంద్యాల రూరల్ తహశీల్దార్ కార్యాలయాలు ఏర్పాటుచేసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు.గతంలో నంద్యాల తహశీల్దార్ పరిధిలో 20 గ్రామాలు వుండేవి.ప్రజల అవసరాలకోసం దూరా భారాన్ని లెక్కచేయకుండా తమ పనుల కోసం నంద్యాలకు వస్తుంటారు.ప్రభుత్వ అభివృద్ధి పై అధికారులు సమావేశాల్లో పాల్గొనటం వల్ల ప్రజలకు అందుబాటులోకి రావడం కష్టంగా మారింది.ఈ నేపథ్యంలోనే ప్రజలకు మంచి సేవలు అందించే విధంగా రూరల్ తహశీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేస్తే ప్రజలకు వేసలు బతువుంటుందని ప్రభుత్వం భావించింది.ఈ నేపథ్యంలోనే నంద్యాల,మూలసాగరం,నూనె పల్లి,కొత్త పల్లె, ఊడు




మాల్పురం, అయ్యలూరు,బిల్లలా పురం అర్బన్ పరదిలోకి తీసుకొచ్చారు.పోలూరు,రాయ మాల్పూరం,మునగాల,పులిమద్ది,భీమవరం,కొట్టాల, చాపిరేవుల, పుసులూరు.బ్రాహ్మణ పల్లె, మిట్నల, కానాల, చాబోలు,గుంతనాల లను రూరల్ పరిధిలోకి తీసుకొచ్చారు.ప్రస్తుత పరిస్థితి ఎలా వుందంటే దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదు అనే సమేతలా రూరల్ తహశీల్దార్ కార్యాలయం ఏర్పాటుకు అధికారులు కార్యాలయం ఏర్పాటు చేయడానికి అలసత్వం ఎందుకు ప్రదర్శిస్తున్నారో మిలియన్ డాలర్ ప్రశ్న గా మిగిలింది.తహశీల్దార్ కార్యాలయంలో చిన్న పని కావాలన్నా అధికారులు దొరకక పోవడంతో ప్రజలు రోజుల తరబడి ఎదురు చూసే పరిస్థితులు నెలకొన్నాయి.కార్యాలయం వద్ద రాత్రి వేళల్లో వేచి ఉందా మంటే దోమల భారిన పడలిందే.బహిరంగ ప్రదేశాల్లో పది నిమిషాలు నిలబడితే దోమల కాటు వల్ల రోగాల భారిన పడాల్సివుంది.దోమల నియంత్రణకు మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం విశేషం.అధికారులు ఇప్పటికైనా రూరల్ తహశీల్దార్ కార్యాలయం ఏర్పాటు దిశగా అడుగులు వేస్తారని ఆశిద్దాం

## జగన్ ముఖ్యమంత్రి కావడంతో

# రాష్ట్రానికి దరిద్రం పట్టుకుంది.


ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 28: జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో రాష్ట్రానికి దరిద్రం పట్టుకుందని నంద్యాల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆరోపించారు.నంద్యాల పట్టణం తహశీల్దార్ కార్యాలయం సమీపంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమకేసులపై చేపట్టిన నిరాహారదీక్షలు 16 వ రోజుకు చేరుకున్నాయి.దీక్షలకు మాజీ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్, మాండ్ల శివానంద రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూమా మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో రాష్ట్రానికి దరిద్రం పెట్టుకోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ప్రజల నుంచి వస్తున్న మద్దతు చూసి ఓర్వలేక అక్రమ కేసులు పెట్టడాన్ని ప్రజలు చూస్తున్నారని అన్నారు.ప్రజలు ఓటు అనే ఆయుధంతో వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి సిద్దంగా ఉన్నారని అన్నారు.ప్రజలకు సం క్షేమ పథకాలు అందిస్తున్నామని ఒక వైపు చెపుతూ రేషన్ కార్డులు,ఇన్ కంటాక్స్,విద్యుత్ బిల్లులు సాకు చూపుతూ పథకాలు రాకుండా చేస్తున్నారని పేర్కొన్నారు.గడప,గడప కార్యక్రమంలో ప్రజలు వైసిపి ఎమ్మెల్యే లను మొహం మీద అడుగుతున్నా సమాధానం చెప్పలేక పక్కకు పోతున్నారని అన్నారు.ఇటీవల పెద్ద కొట్టాల గ్రామంలో ఓ ఇంటికి రావాల్సిన బిల్లులు రాలేదని ఎమ్మెల్యే శిల్పా ను అడిగితే సమాదం ఇవ్వకుండా వెళ్లిపోయారని ఇది వారి పరిస్తితి అన్నారు.తెదేపా హయాంలో కట్టిన ఇళ్లకు నేటికీ బిల్లులు ఇవ్వకుండా ఇచ్చినట్లు దొంగ బిల్లులు చుపెడుతున్నారని




ఆరోపించారు.అపద్దాల ఎమ్మెల్యే శిల్పా రవి సిగ్గు లేకుండా తెలుగుదేశం హయాంలో మంజూరై 90 శాతం పనులు పూర్తి అయిన వారికి 10 శాతం పూర్తి చేసి మేమే చేశామని ఇంట్లో కూర్చొని సోషల్ మీడియా లో ఇది అభివృద్ధి కాదా అని పోస్టింగ్స్ పెట్టుకోవడం సిగ్గు చేటన్నారు.నంద్యాల అభివృద్ధి ఎవరూ చేశారో ప్రజల ముందు బహిరంగ చర్చకు రమ్మంటే దమ్ము,దైర్యం లేదన్నారు.పేదలకు కట్టించిన ఇళ్లలో రాజకీయం చేస్తున్నారని,వారి అనుచరులు కోర్టులో కేసు వేసి ఆ నెపం టిడిపి పై రుద్దుతున్నారు అన్నారు.సాక్షాత్తు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కొంత మంది ఎమ్మెల్యే లను మారుస్తున్నాను అని చెప్పడంలో ఆయనకే నమ్మకం లేకుండా పోయిందన్నారు.బాబు పై పెట్టిన అక్రమ కేసులు మరింత ప్రజాభి మానం పొందిందని,విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారందరూ మద్దతు ఇస్తున్నారని గుర్తుచేశారు.అభివృద్ధి అంటేనే అందరికీ గుర్తు వచ్చే నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు.వచ్చే ఎన్నికల్లో బాబు ముఖ్యమంత్రి అవుతారని,వైసిపి నాయకులు ఏ దేశంలో తలదాచుకున్న వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

అనంతరం ధీక్షలో కూర్చున్న వారికి నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

16 వ రోజు రిలే నిరాహారదీక్ష లో కూర్చున్న గ్రామ నాయకులు నంద్యాల మండల కన్వీనర్ గురునాథ్ రెడ్డి,గోస్పాడు మండల కన్వీనర్ ఏరాసు చంద్ర శేఖర్ రెడ్డి, ఎం.కృష్ణపురం బాలీశ్వర్ రెడ్డి,పెద్దకొట్టాల కొండా రెడ్డి,వెన్నపూస విశ్వేశ్వర రెడ్డి,చాబోలు నాయుడు,హరి బాబు చౌదరి, పిడతాల విశ్వనాథ రెడ్డి,అయ్యలూరి అలీ,మినిగే లక్ష్మయ్య,లక్ష్మీ రెడ్డి,చిలకల చిన్నయ్య,భూమా క్రిష్ణ రెడ్డి,అన్నపురెడ్డి మహేంద్ర రెడ్డి,గుండి చెన్నయ్య,గుంతనాల నాగేశ్వర రావు,పెద్దకొట్టాల సుధకర్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,గోవింద రెడ్డి,జులేపల్లె భాస్కర్ రెడ్డి,భోగేశ్వర రెడ్డి మరియు నంద్యాల మండలం,గోస్పాడు మండలం నాయకులు,కార్యకర్తలు ధీక్షలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## జాషువా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

కందుకూరు , కందుకూరు పట్టణ వైయస్సార్ సీపీ కార్యాలయంలో గుర్రం జాషువా 128 వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ తోకల కొండయ్య, వైసిపి పట్టణ అధ్యక్షులు ఎస్ కె రఫీ, రహీం, అయ్యన్న, మహేష్, చనమాల రామారావు, శివ, హిపీదు, ఆదిలక్ష్మి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# గడప గడపకు జనసేన

**అవినీతి రహిత పాలన జనసేనతోనే సాధ్యం**

**అభివృద్ధిలో అట్టగున కావలి నియోజకవర్గం**

**నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న కావలి పట్టణ ప్రజలు**

**వచ్చే ఎన్నికల్లో ఒక్క అవకాశం పవన్ కళ్యాణ్ గారికి ఇద్దాం**

**జనంలోకి జనసేన కార్యక్రమంలో సిద్దు**



కావలి, సెప్టెంబర్ 28:

కావలి జనసేన నాయకుడు సిద్దు చేపట్టిన జనంలోకి జనసేన కార్యక్రమం ఈరోజు కావలి పట్టణంలోని 12వ వార్డులో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిద్దు మాట్లాడుతూ అవినీతి రహిత పాలన జనసేన పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర అభివృద్ధి కోసం,యువత భవిష్యత్ కోసం వచ్చే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ గారికి ఒక్క అవకాశం ఇవ్వాలని తెలిపారు.

ఈ ప్రభుత్వంలో అవినీతి,అరాచకాలు పెరిగి పోయాయని ముఖ్యంగా కావలి నియోజకవర్గంలో కావలి గ్రావెల్ మాఫియా,ఇసుక మాఫియా,రేషన్ బియ్యం మాఫియా,ప్రభుత్వ భూములు కబ్జాలు,అక్రమ లేఅవుట్లతో ప్రభుత్వ,ప్రజల ఆస్తులను అడ్డగోలుగా అవినీతి చేసి దోచుకుంటున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు తిరుపతి స్వామి,బోగోలు మండల ప్రధాన కార్యదర్శి చంటి,విద్యార్థి నాయకులు విజయ్,యువజన నాయకులు నాయబ్,పుల్లయ్య,సన్నీ,చిన్నా,సాయి,దగదర్తి మండల నాయకులు ఆనంద్,అల్లూరు మండల నాయకులు బ్రహ్మయ్య మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా రక్తదానం




కావలి, సెప్టెంబర్ 28:

స్వచ్ఛంద రక్తదానం కుల మతాలకు అతీతమైన సేవాకార్యక్రమం అని "వాయిస్ అఫ్ ముస్లిం మైనారిటీ సంస్థ అధ్యక్షులు మొగల్ సలీం బేగ్" పేర్కొన్నారు. మిలాద్ ఉన్ నబీ ( మహమ్మద్ ప్రవక్త జన్మదినం ) సందర్భంగా స్థానిక తుఫాన్ నగర్ లోని సుల్తానే మదీనా మస్జీద్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ, కోవిడ్ –19 ప్రభావం ఎక్కువై రక్తకొరత ఏర్పడిన పరిస్థితులలో 2021 సంవత్సరంలో, తుఫాన్ నగర్ మస్జీద్ లో ప్రవక్త జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించామని, అప్పటి నుండి ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రసవించే తల్లులు, రోడ్డు ప్రమాదాల క్షతగాత్రులు, అత్యవసర వైద్య చికిత్స పొందేవారు, ఇతరులు ఎవరైనా రక్తకొరత కారణంగా ఇబ్బంది పడకుండా తాము రక్తదానాన్నిప్రోత్సాహిస్తున్నామని అయన వివరించారు. మస్జీద్ కమిటీ పెద్దలు అబ్దుల్ సమద్ మాట్లాడుతూ, అందరి సమిష్టి కృషితో రక్తదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. చిన్న పిల్లలు సైతం వారి తల్లితండ్రులకు అవగాహన కల్పించి శిబిరానికి తీసుకువచ్చారని అన్నారు. ఈ శిబిరంలో 30 మంది రక్తదానం చేసారు. మస్జీద్ కమిటీ సభ్యులుషేక్ ముజిబ్, వాసిమ్ అక్రమ్, షాజహాన్, దస్తగిరి, కాలేషా,వార్డ్ ఇంచార్జి అబ్దుల్లా, గౌస్ అహ్మద్, షాలు, రషీద్, రెడ్ క్రాస్ ప్రతినిధులు నయీమ్, పద్మావతి, శేషమ్మ, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహానంది పుణ్యక్షేత్రంలో అక్టోబర్ 15 నుండి 23 వరకు

# దసరా నవరాత్రి ఉత్సవాలు.

## -ధర్మకర్తల మండలి సమావేశంలో అజెండాలను చర్చించి తీర్మానాలు చేసిన ధర్మకర్తల మండలి సభ్యులు

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 28 :

శ్రీశైలం నియోజకవర్గం మహానంది క్షేత్రములో 15-10-2023 నుండి 23-10-2023 వరకు శతచండియాగ పూర్వక నవదుర్గాలంకార, శ్రీ చక్రార్చన, సహస్ర దీపాలంకార పూజలతో శ్రీ కామేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించుటకు ధర్మకర్తల మండలిలో చర్చించి చైర్మన్ మహేశ్వర్ రెడ్డి కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి గార్లు గత సంవత్సరం కంటే వైభవంగా నిర్వహించాలని తీర్మానించారు.

ఈ యాగములో పాల్గొనే అవకాశం ప్రజలందరికీ కల్పించబడినది. దంపతులకు ఒక రోజుకు 13.000/- వేల రూపాయల టికెట్,తో ఉదయం సుప్రభాత సేవ నుంచి రుద్రాభిషేకము కుంకుమార్చన శ్రీ చక్ర అర్చన నవదుర్గా కలశార్చన చండీయాగము సాయంకాల సహస్రదీపాలంకార పూజ అలంకార గ్రామోత్సవాలు సామూహిక కుంకుమార్చన మొదలగు కార్యములలో రాత్రి 9 గంటల వరకు స్వయంగా పాల్గొనే అవకాశము కల్పించి చివర్లో స్వామిఅమ్మవారి శేషవస్త్రాలు, లడ్డు ప్రసాదములు పూజలో ఉంచిన వెండి డాలరు దేవస్థానము జ్ఞాపిక మొదలగునవి ఇచ్చి వేదాశీర్వచనం చేసి పంపుటకు తీర్మానించారు. ఆదిపుణ్య క్షేత్రమైన మహానందిలో కేవలం నవరాత్రులలో మాత్రమే లభించే ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సంపూర్ణ యాగఫలమును %ు% అమ్మవారి దయను పొందగలరు.

అలంకార వివరములు

15-102023 శ్రీ శైలపుత్రి దుర్గ

16-10-2023 బ్రహ్మచారిణి దుర్గ

17-10-2023 శ్రీ చంద్రఘంట దుర్గ

18-10-2023 శ్రీ కూష్మాండ దుర్గ

19-10-2023 శ్రీ స్కందమాత దుర్గ

20-10-2023 శ్రీ కాత్యాయని దుర్గ

21-10-2023 శ్రీ కాళరాత్రి దుర్గ

22-10-2023 శ్రీ మహాగౌరి దుర్గ

23-10-2023 శ్రీ సిద్ధిధాత్రి దుర్గ అలంకారంలలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తారని ఆలయ అధికారులు తెలిపారు.

ధర్మకర్తల మండలి సమావేశము నందు అజెండాలను చర్చించి తీర్మాణించిన అంశముల వివరములు

1) తేది:15.10.2023 నుండి 23.10.2023 వరకు దసర శరన్నవరాత్రులు నిర్వహించబడుట-గత సంవత్సరము వలె ఘనంగా నిర్వహించు విషయమును చర్చించుట - గురించి. తీర్మాణము: తేది: 15.10.2023 నుండి 23.10.2023 వరకు దసర శరన్నవరాత్రులు గత సంవత్సరం వలె ఎటువంటి లోటుపాట్లు లేకుండా అత్యంత వైభవముగా నిర్వహించుటకు, సదరు ఉత్సవముల ఏర్పాట్ల విషయములో దాతలు ముందుకు రాని పక్షములో దేవస్థానము నిధులతోటే పూజా కార్యక్రమములు నిర్వహించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కార్యనిర్వహణాధికారి వారిని కోరుచూ ధర్మకర్తల మండలి వారు తీర్మాణించియున్నారు. 2) భక్తుల సౌకర్యార్థం ఆలయము నందు ప్రదేశకాల పూజ, అన్నప్రాశన, నామకరణం, పూజలు నూతనముగా ప్రవేశపెట్టుట - గురించి. తీర్మాణము: ప్రదోశకాల పూజ ఏర్పాటు చేయు విషయమై వైదిక కమిటీ వారితో చర్చించి సదరు పూజకు కావలసిన పూజా సామాగ్రి పరిమాణము మరియు వాటికి అగు ఖర్చు వివరములను తదుపరి సమావేశమునకు సిద్ధం చేయించవలసినదిగా మరియు అన్నప్రాశన, నామకరణం పూజలతో పాటు అక్షరాభ్యాసము పూజను ఏర్పాటు చేసి వాటికి రుసుము రూ. 200/-లుగా నిర్ణయిస్తూ తగు చర్యలు చేపట్టవలసినదిగా కార్యనిర్వహణాధికారి వారిని కోరుచూ ధర్మకర్తల మండలి వారు తీర్మాణించియున్నారు.

3) ఆలయము దక్షిణ భాగమున మాడ వీధుల నుండి గాజులు పల్లె రోడ్డు వైపు సి. సి. రోడ్డు నిర్మాణం పనికి తక్కువ మొత్తము దాఖలు చేసిన టెండరు దారుని వివరములు పరిశీలించి ఆమోదించుట - గురించి, తీర్మాణము: సదరు పని అంచనా విలువ రూ.7,94,483/- లకు గాను జె.వి. నారాయణ రెడ్డి, కాంట్రాక్టర్, నంద్యాల వారు సూచించిన తక్కువ టెండరు 6.60% శాతమును ఆమోదిస్తూ వెంటనే పనులు ప్రారంభించుటకు వర్క్ ఆర్డర్ జారీచేయవలసిదిగా కార్యనిర్వహణాధికారి వారిని కోరుచూ ధర్మకర్తల మండలి వారు తీర్మాణించియున్నారు.

4) నంది సర్కిల్ నుండి కరివేన సత్రం వరకు సిమెంట్ కాంక్రీట్ పేవ్మెంట్ నిర్మాణం పనికి తక్కువ మొత్తము దాఖలుచేసిన టెండరు దారుని వివరములు పరిశీలించి ఆమోదించుట గురించి. తీర్మాణము: సదరు పని అంచనా విలువ రూ.7,94,483/- లకు గాను జె.వి. నారాయణ రెడ్డి, కాంట్రాక్టర్, నంద్యాల వారు సూచించిన తక్కువ టెండరు 6.60% శాతమును ఆమోదిస్తూ వెంటనే పనులు ప్రారంభించుటకు వర్క్ ఆర్డర్ జారీచేయవలసిదిగా ధర్మకర్తల మండలి వారు తీర్మాణించియున్నారు.

5) మాడ వీధి నుండి గాజుల పల్లె రోడ్డు మధ్యలో కల్వర్టు నిర్మాణం పనికి మొత్తము దాఖలు చేసిన టెండరు దారుని వివరములు పరిశీలించి ఆమోదించుట - గురించి. తీర్మాణము. సదరు పని అంచనా విలువ రూ.8,26,041/-లకు గాను జె.వి.నారాయణ రెడ్డి, కాంట్రాక్టర్, నంద్యాల వారు సూచించిన తక్కువ టెండరు 6.60% శాతమును ఆమోదిస్తూ వెంటనే పనులు ప్రారంభించుటకు వర్క్ ఆర్డర్ జారీచేయవలసిదిగా కార్యనిర్వహణాధికారి వారిని కోరుచూ ధర్మకర్తల మండలి వారు తీర్మాణించియున్నారు...

6) ఆలయమునకు దక్షిణ భాగమున గల కల్వర్టు నుండి నంది సర్కిల్ వరకు సిమెంట్ కాంక్రీట్ పేవ్మెంట్ వేయు పనికి తక్కువ మొత్తం దాఖలు చేసిన టెండరు దారుని వివరములు పరిశీలించి ఆమోదించుట - గురించి.

తీర్మాణము సదరు పని అంచనా విలువ రూ.8,26,171/- లకు గాను కె.వి.నారాయణ రెడ్డి, కాంట్రాక్టర్, నంద్యాల వారు సూచించిన తక్కువ టెండరు 6.60% శాతమును ఆమోదిస్తూ వెంటనే పనులు ప్రారంభించుటకు వర్క్ ఆర్డర్ జారీచేయవలసిది గా కార్యనిర్వహణాధికారి వారిని కోరుచూ ధర్మకర్తల మండలి వారు తీర్మాణించియున్నారు.

7) టి.టి.డి. కళ్యాణ మండపము నుండి జె.ఎస్. డబ్ల్యు వాటర్




ప్లాంట్ వరకు సిమెంట్ కాంక్రీట్ పేవ్మెంట్ వేయు పనికి తక్కువ మొత్తము దాఖలు చేసిన టెండరుదారుని వివరములు పరిశీలించి ఆమోదించుట - గురించి.

తీర్మాణము: సదరు పని అంచనా విలువ రూ.7,99,340/-లకు గాను శ్రీ జె.వి. నారాయణ రెడ్డి, కాంట్రాక్టర్, నంద్యాల వారు సూచించిన తక్కువ టెండరు 6.60% శాతమును ఆమోదిస్తూ వెంటనే పనులు ప్రారంభించుటకు వర్క్ ఆర్డర్ జారీచేయవలసిదిగా కార్యనిర్వహణాధికారి వారిని కోరుచూ ధర్మకర్తల మండలి వారు తీర్మాణించియున్నారు.

8) పడితరము స్టోరునకు మరియు అన్నప్రసాద విభాగములకు తేది: 01.12.2023 నుండి 30.11 2024 వరకు గల కాలపరిమితికి అవసరమైన సరుకులను సరఫరా చేసుకొనుటకు ఆన్లైన్ టెండర్లు నిర్వహించి తేది: 26.09.2023న టెక్నికల్ బిడ్ ఓపెన్ చేయుట అందులో మూడు - సంస్థల వారు టెండరు దాఖలు చేయుట - తదుపరి చర్యలు గైకొనుట గురించి. తీర్మాణము: సదరు మూడు సంస్థల వారు సమర్పించిన డాక్యుమెంట్స్ను పరిశీలించి టెండరు నిబంధనల ప్రకారం క్వాలిఫై అయినచో, ప్రైజ్ బిడ్ ఓపెన్ చేసి, ప్రస్తుతం సరఫరా చేయుచున్న ధరలను మరియు ప్రస్తుతం టెండరులో సూచించిన ధరలను పరిశీలించి వాటియొక్క వ్యత్యాసము లను తులన్మాతక పట్టిక వేసి ధర్మకర్తల మండలి సభ్యుల సమక్షములో తదుపరి చర్యలు గైకొనుటకు చర్యలు చేపట్టవలసినదిగా కార్యనిర్వహణాధికారి వారిని కోరుచూ ధర్మకర్తల మండలి వారు తీర్మాణించియున్నారు.

9) భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయబడిన పార్కింగ్ స్థలమునకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయుట గురించి తీర్మాణము పార్కింగ్ స్థలము చుట్టూ చైన్ లింక్ మెష్ నిర్మాణం చేయుటకు అంచనాలు సిద్ధం చేయుటకు తగు చర్యలు గైకొనవలసినదిగా కార్యనిర్వహణాధికారి వారిని కోరుచూ ధర్మకర్తల మండలి వారు తీర్మాణించియున్నారు. 10) దేవస్థానమునకు సంబంధించిన కేసులను హైకోర్టు నందు వాదించుటకు లాయర్ ఫీజ్ క్రింద శ్రీయుత కమీషనరు వారు నిర్ణయించిన మొత్తము రూ.50,000/-లు దేవస్థానమునకు ఆర్థిక భారమగునని గంగిశెట్టి మల్లిఖార్జున, ధర్మకర్త వారు ప్రతిపాదించిన అంశము.

తీర్మాణము: దేవస్థానము సంబంధించిన హైకోర్టు నందు దాఖలైన కేసులను వాదించుటకు లాయర్ ఫీజు క్రింద నెల 1కి రూ.50,000/- నిర్ణయించిన మొత్తము దేవస్థానమునకు ఆర్థిక భారమగునని, పెద్ద దేవాలయమునకు డైవర్ట్ చేయవలసినదిగా కోరుచూ శ్రీయుత కమీషనరు వారికి లేఖ సమర్పించుటకు చర్యలు గైకొనవలసినదిగా కార్యనిర్వహణాధికారి వారిని కోరుచూ ధర్మకర్తల మండలి వారు తీర్మాణించియున్నారు. 11) ఏకాంత సేవ టికెట్ రుసుము రూ.100/- లుగా గత సమావేశము నందు నిర్ణయించిన మొత్తము భక్తులకు భారమగునని కొమ్మ మహేశ్వర రెడ్డి, అధ్యక్షులు వారు ప్రతిపాదించిన అంశము.

తీర్మాణము: గత సమావేశం నందు ఏకాంత సేవ టికెట్ రుసుమును రూ. 100/- లుగా నిర్ణయించిన టికెట్ మొత్తంపై భక్తులు అభ్యంతరములు చేసినందున సదరు టికెట్ రూ.100/- లపై దంపతులు లేదా ఒక్కరిని అనుమతిస్తూ సేవ నందు పాల్గొనులాగున చర్యలు గైకొనవలసినదిగా కార్య నిర్వహణాధికారి వారిని కోరుచూ ధర్మకర్తలమండలి వారు తీర్మాణించియున్నారు.

# చంద్రబాబుకు మద్దతు తెలపండి

**బాబుతో నేను కార్యక్రమంలో పాల్గొన్న ఇంటూరి నాగేశ్వరరావు - కందుకూరులోని ప్రశాంతి కాలనీలో కరపత్రాలు పంపిణీ**

కందుకూరు,

అక్రమంగా అరెస్టు చేయబడ్డ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి మద్దతు కోరుతూ, కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, బాబుతో నేను కార్యక్రమాన్ని శు క్రవారం గురువారం సాయంత్రం నిర్వహించారు.

కందుకూరు పట్టణంలోని 25 వ వార్డు ప్రశాంతికాలనీలో, నాగేశ్వరరావు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కాలనీలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను స్థానికులకు గుర్తు చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు ఎలాంటి తప్పు చేయకపోయినా, కేవలం రాజకీయ కక్షతోనే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసి జైలుకు పంపిందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడుకి వ్యతిరేకంగా ఇంతవరకు ఒక్క సాక్ష్యం కూడా చూపలేకపోయిందన్నారు. రాష్ట్రంలో అనేకచోట్ల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి లక్షలాదిమంది నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చిన మాట వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. త్వరలోనే చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు వస్తారని అన్నారు. రాష్ట్రం విడిపోయినప్పుడు, చంద్రబాబు నాయుడు ముందుచూపుతోనే సుపరిపాలన కొనసాగించారని



అన్నారు. మళ్లీ ఆయన ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చంద్రబాబు నాయుడుకి మద్దతు తెలపాలని నాగేశ్వరరావు కోరారు. చివరగా, చంద్రబాబు నాయుడు గారి త్వరగా విడుదల కావాలని కోరుతూ స్థానిక చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ చిలకపాటి మధు, వార్డు అధ్యక్షుడు గుర్రం మాల్యాద్రి, స్థానిక నాయకులు ఆనందరావు, అద్దంకి కొండయ్య, అద్దంకి జక్రయ్య, శీను, యాకోబు, ఏసోబు, పురుషోత్తం, జోసఫ్, పాలిచర్ల ఇస్రాయిల్, ఇత్తటి జయారావు, ఇత్తడి దేవయ్య, దేవయ్య, పాలిచర్ల రమేష్, గుర్రం మల్లికార్జున నవులూరి మాలకొండయ్య, దామా రాంబాబు, బత్తిన మాల్యాద్రి, మురకొండ రామారావు, చిట్టాబత్తిని మాలకొండయ్య, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, గోచిపాతల మోషే, రెబ్బవరపు మాల్యాద్రి, వడ్డెళ్ళ రవిచంద్ర, పొడపాటి మహేష్, షేక్ మున్నా, షేక్ సలాం, చుండూరి శ్రీనివాసులు, ఫిరోజ్, మచ్చ మనోహర్ గుమ్మా శివ, వేముల ప్రసాద్, ముప్పవరపు వేణు, షేక్ శతాక్షి మరియు ఇతర ముఖ్య నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# గొప్ప దేశ భక్తుడు భగత్ సింగ్...

**భరత మాత బానిస సంకెళ్లు తెంచడానికి ఉరి కొయ్యను ముద్దాడిన దేశభక్తుడు**

కావలి, సెప్టెంబర్ 28

డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఉదయం 10 గంటలకు ఉదయగిరి రోడ్డులోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించారు .ఈకార్యక్రమంలో జలదంకి యం.ఇ.ఒ శ్రీధర్,డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ మనోహరరెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి , సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి పాల్గొని నివాళులుఅర్పించారు.

జలదంకి యం.ఇ.ఒ శ్రీధర్ మాట్లాడుతూ భగత్ సింగ్ అంటే దేశభక్తి , శౌర్యం , పరాక్రమం,త్యాగానికి మారుపేరుఅని ,భగత్ సింగ్, రాజ్ గురు ,సుఖ్ దేవ్ లు భరత మాత బానిస సంకెళ్లు తెంచడానికి ఉరి కొయ్యను ముద్దాడిన దేశభక్తులని ,వారి త్యాగాన్ని దేశం మరువలేదని ,యువత వారి దేశభక్తిని స్పూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి , దేశ పురోభివృద్ధికి పాటుపడాలని కోరారు.?

# రామచంద్రాపురం కిడ్నాప్ సమాచారం వాస్తవం కాదు...

**- డిఎస్పి.యం.వెంకటరమణ**

కావలి: సెప్టెంబర్ 28 :

కావలి పట్టణంలో గత రెండు రోజుల నుంచి తుమ్మలపెంట కు చెందిన అమ్మాయి ని కిడ్నాప్ చేశారనే వీడియో వైరల్ అవుతుందని అది వాస్తవం కాదని కావలి డిఎస్పి వెంకటరమణ గురువారం తెలియచేసారు.దానికి సంబంధించి విడవలూరు పోలీసులు విచారించారని తెలిపారు.అందుకు సంబంధించినరామచంద్రపురం గ్రామానికి చెందినటువంటి అమ్మాయి పుట్టినరాజు ఉండగా కేక్ కోసం ఆ గ్రామంలో సంచరించింది.దొరకక పోవడంతో కోవూరులోని బంధువుల ఉన్న ప్రాంతానికి వెళ్ళి తిరిగి వచ్చింది.లేట్ అవడం వలన తల్లిదండ్రులు అడిగినప్పుడు నన్ను ఎవరో తీసుకెళ్లారు అని చెప్పింది. కాగితాలు ఏరుకొనే వాళ్ళని గ్రామస్థులు నిలదీయడంతో కొట్టడంతో వారు భయపడి సమాధానం వేరుగా చెప్పారు. పోలీసులు విచారణ చేయగా ఎటువంటి వాస్తవం లేదని వారు కిడ్నాపర్స్ కాదని తేల్చిచెప్పారు.